


ఉదయం పదిగంటలవేళ. ఎండ చురుగ్గా వేడిగా ఉంది. చింత చెట్టుక్రింద జనం గుమిగూడారు. సత్తెవమ్మ తలా గుండెలు బాదు కుంటూ రాగాలుతీసి ఏడుస్తూంది. రమణమూర్తి అంత్య క్రియల కోసం చురుగ్గా ఏర్పాట్లు జరుగు తున్నాయ్.

ఆ సమీపంలో ఉన్న నూతి చపటా మీద నూతి గట్టుకి ఆనుకుని నిల్చుని, రమణమూర్తితో శాశ్వతంగా సంబంధం తెంపేసి తన బ్రతుకులో నిప్పులు పోసిన ఆ చింతచెట్టువైపు, నిర్జీవంగా పడివున్న రమణమూర్తి వైపు, శివాలాడి రాగాలు పెట్టే సత్తెవమ్మ వైపు చైతన్య రహిత మైన శిలా ప్రతిమలా వుండిపోయిన అన్న పూర్ణ చూస్తోంది ఆమె సత్తెవమ్మలా ఏడ వడంలేదు. ఆమె గుండెల్లో దుఃఖం

పేరుకుపోయింది. ఆమెకనుల్లో నీరు చిప్పిల్లటంలేదు.

కాంతి తరిగిన ఆమె కనులలోని దైన్యం, వ్యథ, బాధ. లేదనీ, విరక్తే, చూడలేని జనం, ఆమె వైపు వింతగా, ఆశ్చర్యంగా, ఇంకా అసహ్యంగా చూస్తున్నారు. కనీసం పసుపు కుంకుమల కోసమన్నా ఏడవటం లేదని.

ఒల్లకే నీకేటె? నువ్వేం బొట్టు చెరుపుకోవాలా? తాడు తెంపుకోవాలా? అయ్యన్నీ పెయ్యవలసినమ్మ నిబ్బరంగా వల్లకుంటె నువ్వేటి అలా ఏడుత్తావు. మారు పసుపు కోళ్ళం పనకేటి అని సత్తెవమ్మను ఓదారుస్తున్నారు.

"నా సెలాటోల్ల కొనరో! నా రవణమూర్తిగోరూ, నన్నొగ్గేసి ఎలా ఎల్లిపోనారండీ! నన్నొగ్గేడానికి మీ మనుసు ఎలా వప్పిందండీ! రవణమూర్తి గోరూ. నీకు సుఖమునేదండీ మీ మనుసుకు సుఖమునేదండీ మీ బాధ్య మీ మనసులో ఆగ్గెట్టేసినారండీ. మీరునేకుండ నాను బతకనండి. నానూ మీ కాడికి వచ్చేత్తానండి మరీగట్టిగా ఏడవడం మొదలుపెట్టింది సత్తెవమ్మ

నూతి సిమ్మెంటు చప్టా వేడెక్కింది గట్టు వేడెక్కింది. అన్నపూర్ణ పాదాలు, వెన్ను చురుకుమన్నాయి. కాని అన్నపూర్ణ పట్టించుకోవటంలేదు. తెల్లని దుప్పటికప్పి కట్టెపై తాళ్ళతో బిగించి కట్టబడి ఉన్న రవణమూర్తి శరీరం వైపు చూస్తోంది.

నిష్కల్మషమైన ప్రేమతో, ముడివేసుకున్న బంధం పట్టుదలలతో వదలించుకొని, అవివేకంతో ఆవేశంతో, జీవితం నిస్సారంచేసుకొని, చివరకు తాను ప్రేమించిన ప్రేమమూర్తిని, ఆఖరుసారిగా తాకలేని తన దైన్యం తన మీద తనకే జాలి, కసి, గుండెల్లో తీవ్రమైన ఆవేదన, బాధ, వ్యథ, ఇవే కనుల్లో, ఆమె చూపుల్లో తొణికిసలాడుతున్నాయి. ఆఖరు సారిగా వారంరోజుల క్రితం రవణమూర్తిని చూసింది. ఆమె మనసు గతాన్ని చదువుకుంటూంది.

ఆమె రవణమూర్తిని ఎంతగా ప్రేమించింది! 'అతని కోసమే పుట్టాను. అతని కోసమే బ్రతుకుతున్నాను' అన్నంతగా ప్రేమించింది. అన్నపూర్ణ వీధిబడిలో మూడవతరగతి చదువుతున్నప్పటి నుంచీ రవణమూర్తి అంటే ఇష్టం ఏర్పడింది. తనతోటి ఆడపిల్లల్తో పాటు ఆరవతరగతి చదివే రవణమూర్తి ఆకర్షణేది ఆ ఇష్టమే వయసు వచ్చేసరికి ప్రేమగా మారింది. 'నేను రవణమూర్తినే పెళ్ళిచేసుకుంటాను' అని అన్నపూర్ణ తండ్రికి. అన్నపూర్ణను పెద్ద స్థితిమంతునికివ్వాలని ఆలోచిస్తున్న ఆమె తండ్రి తెల్లబోయాడు. 'ఆస్తిలేదు అంతగా చదువులేదు. నా అన్నవారులేరు— అలాంటి రవణమూర్తినా నా కూతురుకోరుకుంటుంది' అని బాధపడ్డాడు. తర్వాత ఎన్నో విధాల ఆ అభిప్రాయం మార్చు

కోమని వచ్చిచెప్పచూశాడు-కాని అన్న పూర్ణ అతన్నే పెళ్ళిచేసుకుంటాననీ, తొందరగా పెళ్ళి జరిపించమనీ, ఖచ్చితంగా చెప్పేసరికి అతను ఎదురు తిరిగాడు. అతనికిచ్చిమాత్రం పెళ్ళి చెయ్యనని శపథం చేశాడు. కాని అప్పటికే పరిస్థితి చెయ్యి దాటిపోయిందనీ, అన్నపూర్ణ గర్భవతి అయిందనీ తెలుసుకున్న అతను గుట్టు చప్పుడు కాకుండా రమణమూర్తికీ, అన్నపూర్ణకీ వివాహం జరిపించేశాడు. ఆ తరువాత రెండేళ్ళకాలంపాటు తన ఇంటి ఎదురుగా ఉన్న మిద్దెఇల్లూ చుట్టూ స్థలం, అల్లుడికి కట్నకింద వ్రాసి ఇచ్చాడు.

అన్నపూర్ణ ఇద్దరు పిల్లల తల్లి అయ్యేవరకు వారి దాంపత్యజీవితం సుఖంగానే, ఆనందంగానే గడిచిపోయింది.

మూడవసారి అన్నపూర్ణ గర్భవతి అయినప్పుడు ఆమె ఆరోగ్యం దెబ్బతింది. పట్నం ఆస్పత్రిలో పదిరోజులుండవలసి వచ్చిందామె.

* * *

కాఫీ తీసుకుని రేటి రమణమూర్తి గారూ' అంటూ గదిలో అడుగుపెట్టింది కొలినారిగా, చిన్నకాపురస్తురాలు పదహారేళ్ళ సత్తెవమ్మ.

ఆమె అలా చనువుగావచ్చి అడిగేసరికి కదలబడ్డాడు రమణమూర్తి. సత్తెవమ్మ ఎరగనిదికాదు. తన పొలంలో కూలిపనికి వస్తూంటుంది. కాని ఆమె ఏమిటో అతని కళ్ళకు కొత్తగా కనిపిస్తూందివాళ.

సత్తెవమ్మ కుంపటిలో బొగ్గులు రాజేసి కాఫీచేస్తూంటే ఆమె ఒంపుసొంపుల్ని ఓరకంట చూశాడు రమణమూర్తి.

కాఫీగ్లాసు అతని చేతికందిస్తూ తన చేతివేళ్ళను అతని చేతివేళ్ళకు తగిలించి చప్పున సిగ్గుపడుతుంది చెయ్యి వెనక్కి తీసుకుంది సత్తెవమ్మ.

రమణమూర్తి నరాలు జివ్వుమన్నాయి చనువుగా ఆమెచెయ్యిపట్టుకున్నాడు.

చెయ్యి వెనక్కి తీసుకోలేదు సత్తెవమ్మ. 'ఎవరన్నాచూస్తారు' అంది నెమ్మదిగా.

ఆరాత్రి అతను అన్నంతిన్న కంచం గిన్నెలూ కడిగేస్తానంటూ వచ్చింది సత్తెవమ్మ. 'నీకెందుకులే శ్రమ' అని రమణమూర్తి అంటున్నా వినిపించుకోలేదు సత్తెవమ్మ. 'మీయత్తా అమ్మా లేరుగనుక నేను గదిలోకి వచ్చినాను గాని అట్లంటే రానిత్తురండి. ఎలాగున్నారండీ అన్నపూర్ణమ్మగారు. పిల్లలు బాగున్నారాండీ.' అని యోగక్షేమాలడుగుతూ గిన్నెలు కడిగేసింది అప్పటికి సంధ్యదాటిపోయింది అన్నపూర్ణ తండ్రిపోయాడు. అన్నపూర్ణ తల్లి కూతురితో పట్నం వెళ్ళింది. ఆమె కొడుకు పట్నంలో చదువుకుంటున్నాడు ఇటూ, అటూ, ఊరికీ పట్నానికీ తిరుగుతున్నాడు రమణమూర్తి. అన్నపూర్ణ ఆరోగ్యంగురించి అతని మనసు కలతగానే వుంది. అతనూ అన్నపూర్ణను ప్రాణాధికంగా ప్రేమించాడు.

గిన్నెలు కడిగిన సత్తెవమ్మ వెళ్ళి పోలేక తలుపుకాడ నిల్చుంది. తొలి యవ్వనంలోఉన్న సత్తెవమ్మవైపు అలా చూడకూడదనుకుంటూనే చూస్తున్నాడు రమణమూర్తి. వత్తుగా, కోడగా వెళ్ళిపోకుండా అలా నిల్చున్న సత్తెవమ్మ వైఖరి కొంచెం అర్థం అవుతూన్నా చొరవచెయ్యడానికి జంకుతున్నాడు. చివరికి కొన్ని క్షణాల తర్వాత 'మీ అయ్య లేడా ఇంట్లో. అలా నిల్చుండిపోయావు.' అడిగాడు నవ్వుతూ,

'నేడండి రేత్తిరికిరాడు. తలుపు తాళ వెట్టేసినాను. నన్నెవరు మీ ఇంటికి రావడం చూడలేదు. మా అయ్య పొలం కాపుకి పోయిండు' అంది సత్తెవమ్మ.

మరి రమణమూర్తి మగ మనసు ఆగలేదు. కట్టుతప్పిపోయింది. తలుపు మూడియవేసి సత్తెవమ్మను దగ్గరకు తీసుకున్నాడు. ఆమె అభ్యంతరం చెప్పలేదు. అతని చేతుల్లో ఒదిగిపోయింది,

తర్వాత అనుకున్నాడు 'అన్నపూర్ణకు ద్రోహంచేస్తున్నానా' అని, మళ్ళీ ద్రోహమేమిటి? నేను మగవాణ్ణి. ఒక స్త్రీతో సరిపుచ్చుకోవడం కష్టం అప్పుడు శ్రీరామచంద్రుడొకడున్నాడీలోకంలో, అని నవ్వుకుని. మళ్ళీ సత్తెవమ్మని దగ్గరకు లాక్కున్నాడు. అన్నపూర్ణకన్నా సత్తెవమ్మ దృఢంగా, ఆరోగ్యంగా, అనుభవంతో చలా బాగుందనిపించింది. సత్తెవమ్మ తనచేతుల్లోంచి జారిపోకుండా చూసుకోవాలనుకున్నాడు. సత్తెవమ్మని మనసుకంట పడనివ్వకూడదనుకున్నాడు

'అన్నపూర్ణగోరికి నగురించి తెలిస్తేనో!' అంది సత్తెవమ్మ బెదురుగా అతని మొహంలోకి చూస్తూ. 'తెలియనివ్వకుండా జాగ్రత్తపడదాం. కాని నువ్వు మన మునసబుతో మాట్లాడకూడదు. అలా అయితే నిన్ను జీవితంలో వదలను' అన్నాడు రమణమూర్తి.




తాంత్రిక
మంత్ర
కవచం

9 ప్రపంచ విచిత్రం. ప్రేమ, వివాహం, ఆర్థిక, ఆరోగ్య పరీక్ష, తగాదా, ఉద్యోగం - అన్ని విషయాలలో అద్భుతంగా విజయం చేకూరుస్తుంది దుష్టగ్రహాల బారినుండి రక్షిస్తుంది మగవారైనా ఆడవారైనా ధరించవచ్చును వేలాదిగా ప్రమాణించారు. తాంత్రిక మంత్ర కవచం స్పెషల్ రూ. 5-50, ఎక్కువ శక్తిగలది 11-25 పోస్టేజి అదనం ఆమోదము పొందనిచో డబ్బువాపసు. నేడే ఇంగ్లీషులో ని హిందీలోగాని పోస్టు కార్డు రాయండి

Mahakali Tantrik Karyalaya
P B 1489. Delhi-6

'ఇంత మనసైనవారితో సంబంధం కల్పించుకుంటానంది. మీమీద నాకెన్నాళ్ళయో మనసు, అంది సత్తెవమ్మ.

ఆ పల్లెటూళ్ళో, సత్తెవమ్మకీ, రమణమూర్తికీ ఉన్న సంబంధం అన్నపూర్ణకు తెలియడానికి ఎన్నోరోజులు పట్టలేదు.


భరించలేకపోయింది అన్నపూర్ణ 'ఏదో మగవాడు. నీ అనారోగ్య కారణంగా కాలుజారాడు పోనీ, అని తల్లి చెబుతూన్నా సరిపెట్టుకోలేకపోయింది. రమణమూర్తి స్పర్శంటే ఆమెకు గిట్టడంలేదు. సత్తెవమ్మనితాకిన చెయ్యి తననూ తాకుతూంటే సహించలేకపోతూంది. అవును సత్తెవమ్మతో సంబంధం పెట్టుకున్నాడంటె నమ్మలేకపోతూంది. తనను ఆప్యాయంగా పూర్ణా! అని పిలుస్తున్నాడు. ఆరోగ్యం గురించి ప్రశ్నిస్తున్నాడు. మందులు వాడమని హెచ్చరిస్తున్నాడు. ప్రేమగా తల నిమురుతున్నాడు. సత్తెవమ్మతో సంబంధం పెట్టుకున్న అతను అలా ప్రవర్తించగలడా! అనుకుంటుంది. అందరూ అనేమాట అబద్ధం. తనకూ సత్తెవమ్మకూ సంబంధం ఏమీలేదని అతని నోటిమీదుగా వినాలి. తనమనస్సుకి తృప్తి, అనుకున్న అన్నపూర్ణ, ఓ రోజు తనను దగ్గరకు తీసుకోబోతున్న రమణమూర్తి చేతులను వెనక్కుతోసేస్తూ అడిగింది "సత్తెవమ్మకీ మీకూ ఏదో సంబంధం ఉందట. ఆమెను మీరు ... ఆమెను ... మీరు'...అన్న అన్నపూర్ణ వణికే పెదవులపై కన్నీళ్ళుజారాయి

రమణమూర్తి మనస్సు ద్రవించింది తనను ఆరాధించే దేవతతో అబద్ధం ఆడ కూడదనుకున్నాడు. 'నన్ను. నా బలహీనత ను క్షమించు పూర్ణా! నిజమే, అని ముఖం చాటువేసుకున్నాడు.

నిజమా! నిజమా! ఏమిటన్నారు? సత్తెవమ్మతో మీరు సంబంధం పెట్టుకున్నది నిజమా! అంటూ అతన్ని పట్టుకు కుదిపేసి ఏడ్చింది. నిందించింది, నిష్ఠూరాలాడింది. నిస్సహాయంగా సత్తెవమ్మని శపించింది తర్వాత సత్తెవమ్మతో సంబంధం ఒదులుకోమని ప్రతిమిలాడింది. కాని రమణమూర్తి సత్తెవమ్మని వదలలేకపోయాడు. సత్తెవమ్మతో సంబంధం పెట్టుకున్న రమణమూర్తిని, అతని బలహీనతనీ క్షమించలేని అన్నపూర్ణ అతనితో దాంపత్యజీవితం అంగీకరించలేదు. ఇద్దరిమధ్యా పొరపొచ్చాలొచ్చాయి. ఇద్దరూ ఎప్పుడూ ఓ దారికితేలేకపోయారు సత్తెవమ్మతో సంబంధం ఒదులుకోడు రమణమూర్తి. అతనితో సంసారంచెయ్యడానికి అంగీకరించదు అన్నపూర్ణ.

కొన్ని రోజులు దొర్లాయి.

ఆ సంవత్సరం, ఇదేరోజుల్లో, ఇలానే చింతచెట్టు తెగ కాసింది. ఆ నాడు కూడా సరిగ్గా ఇదే టైముకో సత్తెవమ్మ చింతచెట్టుకాయలు దులిపిస్తూంది. అన్నపూర్ణకు




ళ్ళు మండిపోయింది. ఆ చెట్టు తనది. తనకు తండ్రి వ్రాసిఇచ్చిన జాగాలో ఉన్నది. ఇదెవరు కాయలు దులిపించడానికి. దీనికెవరిచ్చారు ఈ హక్కు అనే రోషంతో. చెట్టు క్రిందికెళ్ళి పిల్చింది. 'ఎవర్రా కాయలు దులపమన్నది?' అడిగింది చెట్టుకొమ్మపై కూర్చున్న వ్యక్తి వైపు చూస్తూ.

'సత్తెవమ్మ గారండి.' అతని జవాబు.

'ఈ చెట్టుకాయలు దులిపించడానికి సత్తెవమ్మ ఎవత్తిరా? దాని బాబు నాటాడా చెట్టు? దిగుముందు, దానిపనీ నీపనీ చెపుతాను. డబ్బుకి ఒళ్ళు అమ్ముకునే ముండ అదిచెబితే నువ్వు దులుపుతావా?' అంది అన్నపూర్ణ కసిగా. ఆ చెట్టుకిందే తనకు కొంచెందూరంలో నిలుచున్న సత్తెవమ్మ వినాలనే.

'అన్నపూర్ణమ్మగారు. మాటలు తిన్నగా రానియ్యండి. రమణమూర్తిగారితో చెప్పి నానంటె ఒళ్ళు ముప్పయిపోద్ది,' అంది సత్తెవమ్మ. అప్పటికి సత్తెవమ్మకి బాగా విస్తారం వచ్చేసింది. రమణమూర్తి భార్యను ఏలుకోవడం లేదనీ, అడపా దడపా ఆమెపై చెయ్యి చేసుకుంటున్నాడనీ తననెంతో ప్రేమగా చూసుకుంటున్నాడనీ తెలుసుకుంది.

ఈ మాటలు అన్నపూర్ణ హృదయంలో శూలాల్లా గుచ్చుకున్నాయి. తన భర్తను దోచుకుంటూన్న సత్తెవమ్మ తననెంత చులకనచేసి మాట్లాడుతూంది! అవి సహించలేని అన్నపూర్ణ, రాలిన కాయలన్నీ గోనెకెత్తే, కాయలు దులిపినవాణ్ణీ, సత్తెవమ్మనీ నోటికి వచ్చినట్టు కసిగా తిట్టింది.

సత్తెవమ్మ పడి ఊరుకోలేదు. 'నువ్వు

నువ్వు అంటూ అన్నపూర్ణను చేతుల్తో తోసేస్తూ జవాబుగా తిడుతూంది.

చింత చెట్టుక్రింద జనంపోగయి, సవతుల కయ్యం చూసి ఆనందిస్తున్నారు.

అంతలో రమణమూర్తి వచ్చాడక్కడికి. సత్తెవమ్మ మాటలూ, తిట్లూ, అతనికి సహజమే అనిపించాయి. కాని అన్నపూర్ణ నడి వీధిలో నలుగురూ వింటూండగా అలా రెచ్చిపోయి సత్తెవమ్మతో కలియబడి పోట్లాడటం అతనికి నచ్చ లేదు. అసహ్యమనిపించింది.

'ఇంట్లోకి నడువు నువ్వు ముందు.' అంటూ అన్నపూర్ణ జబ్బ పట్టుకు ముందుకి తోశాడు రమణమూర్తి.

ఆవేశంలో ఉన్న ఆమెలో వివేకం పూర్తిగా నశించింది. అలా ఎక్కువా, తక్కువా, అనీ లేకుండా తిడుతూన్న సత్తెవమ్మని ఏమీ అనలేదతను. పైగా విషయం తెలుసుకుండా తననే మందలిస్తున్నాడు అని రమణమూర్తిని తిట్టింది కసిగా. 'నువ్వు పజాయి. లేనివాడివి. సిగ్గూ ఎగ్గూ తెలియని వాడివి. జాతి తక్కువ వెధవవి.' అంతే! అన్నపూర్ణ చెంపలు కందిపోయాయ్. ఆమె జుట్టు ముడి పట్టుకు ఇంటివైపు నడిచాడు రమణమూర్తి.


అతని చేతులు విరిచి, అవమానం భరించలేని అన్నపూర్ణ నూతివేపు పరుగులు తీసింది.

జనం వినోదం చూస్తున్నారు.

చచ్చిపోతాను అని నూతి చపటా ఎక్కింది అన్నపూర్ణ. ఆమెతల్లి కలుగజేసుకుంది. అన్నపూర్ణ చెయ్యిపట్టుకుని 'రా మన ఇంటికి పోదాం. వాడిదగ్గరకు నువ్వు వెళ్ళనవసరంలేదు. నిన్ను నేను పోషిస్తాను' అంటూ పెనుగులాడుతూన్న అన్నపూర్ణను తన ఇంటికి తీసుకుపోయింది. అంతే ఆ నాటినుంచి ఈనాటివరకూ అన్నపూర్ణ రమణమూర్తి గడపలో కాలుపెట్టలేదు.

'పిల్లలున్నారు పట్టుదల సడలించుకో.' అని రమణమూర్తి కొన్నిరోజులు రాయబారాలు నడిపాడు. కాని అన్నపూర్ణ అతని ఇంటికి వెళ్ళటానికి అంగీకరించలేదు. మూడవసారి ఆడపిల్ల పుట్టి వెంటనే మరణించింది అన్నపూర్ణకి ఆ రోజు రమణమూర్తి పొలంలోకి వెళ్ళలేదు. అన్నం తినలేదు. మూగగా రోదించాడు. సత్తెవమ్మ సంబంధంతో ఏర్పడిన మానసిక ఆందోళన అన్నపూర్ణ ఇల్లు వదిలి వెళ్లిపోవడంతో వేదనగా మారింది. పిల్లలుకూడా తల్లివెనుకే వెళ్లిపోవడంతో.

వారిద్దరిదీ చిత్రమైన అనుబంధం. ఉదయంలేచాక ఆమెను చూడాలని ఆమె కోసం వెతుకుతాయి అతని కళ్ళు. అతన్ని చూడాలనే బయటకు వస్తుంది అన్నపూర్ణ. క్షణమో రెండుక్షణాలో చూపులు కలుసుకుంటాయి. విసురుగా లోపలికి వెళ్లిపోతుంది అన్నపూర్ణ. వీధిలోకి వెళ్లిపోతాడు రమణమూర్తి.




కొడుకులకి ఎలిమెంటరీ స్కూలు చదువు పూర్తి అవగానే హైస్కూల్లో చేర్పించాడు రమణమూర్తి. అన్నపూర్ణ దగ్గరే పెరుగుతున్నా అడపాదడపా పుస్తకాలూ, బట్టలూ కావాలంటే తండ్రినే అడిగేవారు పిల్లలు. 'కాదు.లేదు.' అనేవాడు కాదు రమణమూర్తి. వారి బాధ్యత పైన వేసుకున్నాడు.

'ఆ ముండకి సత్తెవమ్మకి ఐదు తులాల గొలుసు చేయించాడట. ఆ దగుడు ఉద్యోగం ఎవరిప్పించారో, ఇల్లెవరిదో వాడికి తెలియకుండా ఉంది. కళ్ళకు పొరలు కమ్మాయి వాడికి. ఇల్లు ఖాళీ చేసి పొమ్మంటాను.' అని తల్లి రమణమూర్తిని ఇల్లు ఖాళీ చేయించడానికి ప్రయత్నిస్తే, ఏడ్చింది అన్నపూర్ణ 'అతన్ని చూడనిదే నేను బ్రతకలేనమ్మా! ఉండనీ' అంది. జాలిపడింది ఆమె తల్లి.

పిల్లల్ని కాలేజీలో చేర్పించడానికి డబ్బులేదని దిగాలు పడిన రమణమూర్తికి సత్తెవమ్మ ఆదుకుంది. ముందు తన ఒంటి మీద బంగారం ఇచ్చింది. తర్వాత తనకు తండ్రి మిగిల్చిపోయిన గరువులమ్మి డబ్బు ఇచ్చింది. ఆ లంచం పెట్టి కొడుకులిద్దరికీ ఉద్యోగాలు వేయించాడు రమణమూర్తి.

అన్నపూర్ణకు ధైర్యం నశించింది. కొడుకుల పట్ల వల్లమాలిన ప్రేమ. తాను మనసారా ప్రేమించి తాళి కట్టించుకొని, అతనికో స్థానం గౌరవం కల్పించిన తనను ఎంత మోసం చేశాడు! తాను అసహ్యించుకొని ద్వేషించే సత్తెవమ్మతో సంబంధం ఏర్పరుచుకుని, ఇరవై సంవత్సరాలు తన బ్రతుకు శూన్యం చేశాడు.

తనకోసం సత్తెనమ్మని వదలలేక పోయాడు. తను అతన్ని ఎందుకా ఇంట్లోంచి ఆ ఊరి నుంచి తరమలేకపోయింది? అతన్ని ఆ ఊరినుంచి తరిమెయ్యాలనుకుంటే తనతో సహకరించే పెద్దలు చాలామంది ఉన్నారు. తన మనసేమిటో తనకు తెలియదు. సత్తెమ్మ చచ్చిపోవాలని కోరుకుంటుంది కాని రమణమూర్తిని కాదు. రమణమూర్తిని ఆమె ఇంకా ప్రేమిస్తూందా? ప్రేమిస్తే అతని దగ్గరకెందుకు వెళ్ళలేక పోతూంది? సత్తెమ్మతో సంబంధం పెట్టుకున్నాడనే అసూయతోనా!

ఆమె అందమైన చీరలుకడితే, తలలో పూలు ముడిచుకుంటె ఆమెవైపు ఆశగా కోరికగా చూస్తాడు రమణమూర్తి. ఆచూపు కోసం ఆమె అందంగా అలంకరించుకుంటుంది. రమణమూర్తి అలా తనవైపు చూస్తున్నప్పుడు-కవ్వింపుగా, సవాలుగా, కసిగా, ఇంకెలా ఎలానో చూసి నవ్వు కుంటుంది.

అతను తిట్టుకుంటాడు. వెధవ షోకు సానిముండ అంట్లముండ అని. అలా అలంకరించుకుంటున్న ఆమెను అందరూ అనుమానించేవారు. ఆమె వారానికో సారి పొన్నూరు వెళ్ళి సినిమా చూసి ఆ రాత్రి ఆ ఊళ్లో పరిచయస్థుల ఇంట్లో పడుకుని తెల్లవారి వచ్చేది. రాత్రి అన్నపూర్ణమ్మగారు వెళ్ళిపోయారు అని జనం నీలాటిరేవుల్లో, రచ్చబండ దగ్గర గుసగుసలాడేవారు చంపెయ్యాలి దాన్ని, చంపెయ్యాలి అను కునేవాడు ఆ క్షణాల్లో రమణమూర్తి.

చదివి ఉద్యోగస్తులైన కొడుకులిద్దరూ తల్లిదగ్గరకువచ్చి, తండ్రితో మాట్లాడేవారు కాదు. విరక్తిగా నవ్వుకునేవాడు రమణ మూర్తి. వాళ్ళకు తండ్రిపై తమకు చదువు చెప్పించి ఉద్యోగాలు వేయించాడన్న విశ్వాసంకన్నా తల్లికి అన్యాయం చేశాడనే ద్వేషమే ఎక్కువ.

'పాపం అతనికి మాత్రం ఎవరున్నారు? మీకు చదువు చెప్పించి మిమ్మల్ని ఇంతటి వాళ్ళని చేశాడుగదా! అని ఎవరన్నాఅంటే, ఎవరికోసం చేస్తాడు? అతని విధి చేశాడు, అనేవారు నిర్లక్ష్యంగా.

అన్నపూర్ణ రమణమూర్తిని చూసి వారం రోజులైంది. ఆ వేళ సాయంత్రం ఐదు గంటల వేళ సిగ చుట్టుకొని ఒక వైపు ముద్దబంతి పువ్వు ముడుచుకొని, చిలకాకు పచ్చరంగు చీరా అదేరంగు జాకెట్టూ వేసు కొని, మూతిపన్నుం కూజాబిందె చంకన పెట్టుకొని కాలవగట్టునే చెరువుకి నీళ్ళకోసం బయలుదేరింది. నీళ్ళకోసం కాదు. పొరు గూరునుంచి కాలినడకన ఆ తోవమీదుగానే రాబోయే రమణమూర్తి కోసం.

ఇటునుంచి వెళ్తున్నది తానొక్కతే. అటునుంచి వస్తున్నది అతనొక్కడే. చాలా కాలంనుంచి ఇలా ఇద్దరూ ఎవరూ మధ్య లేకుండా తారసపడలేదు. అలసిన అతని దేహంలోకి కనులలోకి చూసి అడిగింది అన్నపూర్ణ.

ఆమెవైపు, ఆమెకట్టిన చీరవైపు, సిగ

రైవు, సిగలోని పూవువైవు. కసిగదిలే కళ్ళతో చూశాడు రమణమూర్తి. 'సాని ముండ. చావరాదూ' అంటూ ముందుకి వడిచాడు.

కిలకిలా, సవాలుగా, కవ్వింపుగా నవ్వింది అన్నపూర్ణ.

'పూర్ణా!' అని వెనుతిరిగి నిల్చున్నాడు రమణమూర్తి. ఆమె అందమైన పలువరుస, గులాబి పెదవులూ, ఆ నవ్వులోని కవ్వింపు అతన్ని రెచ్చగొట్టింది. చంపేస్తాను అంటూ చెయ్యెత్తాడు.

'అలా చెయ్యండి. అదే తెరిపి. నన్ను చంపిన మిమ్మల్ని ఉంచరు. ఈ నరకంలాటి బ్రతుకులు ఈడ్చేకన్నా చావడం నయం ఇద్దరం." అన్న అన్నపూర్ణ గొంతు వణికింది.

ఛీ. ఛీ. అని ఉమ్మి విసురుగా వెళ్ళిపోయాడు రమణమూర్తి. షుమారు ఇరవై సంవత్సరాల తర్వాత, చింతచెట్టు క్రింద తగువచ్చి వెళిపోయిన తర్వాత. అన్నపూర్ణ తనతో మాట్లాడింది ఈ రోజే. నరకంలాటి బ్రతుకులా! తనదే నరకంలాటి బ్రతుకనుకుంటున్నాడు. తానెంత కట్టుదిట్టం చేసినా సత్తెవమ్మ మనసబుతో మాట్లాడుతూనేఉంది. అన్నపూర్ణ అవసరం తీర్చుకోవటానికి పొరుగూరు పోతూంది. ఎంతో మమతతో ప్రేమతో చేరదీసి పెద్దవాళ్ళని చేసిన కొడుకులు తనతో మాట్లా


## END GRAY HAIR

తల వెంట్రుకలకు రంగులు అవసరము లేదు. మా ఆయుర్వేద ఔషధము "మన మోహినీ" అను సుగంధ తల వెంట్రుకల తైలము వెంట్రుకలు నెరయుటను నశింపజేసి తెల్ల వెంట్రుకలను శాశ్వతముగ లైంగిక నల్లరంగుకు మార్చుతుంది. అది మెదడుకు టానిక్‌లాగా వుపయోగపడుతుంది. ఫలితము కనుపించనియెడల మీ డబ్బును వాపసు పొందగలరు.

1 సీసా వెల రూ. 9 లు

3 సీసాల వెల రూ. 22 లు

Bihar Laboratories (V)
P. O Katrisarai (Gaya)

## తెల్లమచ్చలు

"శ్వేత్రమోచన్" ఆయుర్వేద ఔషధాన్ని వాడిన మచ్చల రంగు మూడు దినములలో మారగలదు. వేలకొలది ప్రజలు దీనిని గొప్పగా కొనియాడి యున్నారు. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపుతాము. వెంటనే వ్రాయండి

Bihar Kust Kutir
P O. Katrisarai (Gaya)

దరు. తన బ్రతుకు నిర్ఫలం కాని పూర్ణకేం? డబ్బుగల తల్లి పోషిస్తూంది. కొడుకులు అభిమానిస్తున్నారు. ఆమె బ్రతుకెందుకు నరకమైంది అనుకున్నాడు రమణమూర్తి.

చెరువుగట్టున బిందెపెట్టి ఎందుకో గుండె బరువు దించుకోవటాని కన్నట్లు ఏడ్చింది అన్నపూర్ణమ్మ. బొగ్గుల కోసం గంధపు చెట్టు కొట్టారట. అలా సత్తెవమ్మ కోసం తన బ్రతుకు నాశనం చేశాడు. మునసబుతో తిరిగే సత్తెవమ్మ అతనికి ఇష్టం. ఛీ. ఛీ. ఎంగిలికూడు తినే వాడికి పవిత్రాన్నం ఏం సహిస్తుంది? పట్టుదలతో బ్రతుకులు బండలు చేసుకున్నా రంటా రందరూ అతనిదా, నాదా పట్టుదల? అనే ప్రశ్నకు అన్నపూర్ణకు జవాబు దొరకలేదు.

ఇద్దరిదీ మూర్ఖమైన పట్టుదలే అని పిస్తూంది. మునసబు మంచివాడు కాదు. ఎందరితోనో తిరుగుతూ ఉంటాడు. అతని భార్య అతన్ని వదిలి పుట్టింటికిపోయిందా? అయితే తనదేనా తప్పు. కాదు రమణమూర్తిదే? మనస్సు ఎదురుతిరుగుతూంది.

ఇలా తెగని ఆలోచనల్తో, గతం పున రావలోకనం చేసుకోవడంలో పొద్దు గుంకి పోయింది. గబగబా బిందె చంకెన పెట్టుకుని ఇంటి ముఖంపట్టింది. మర్నాడు రెండవనాడు, మూడవరోజు కూడా రమణ మూర్తి అన్నపూర్ణకు కనిపించలేదు.

'కరణంగోరికి జొరవంట. తెగడం లేదంట' పనిమనిషి చెబుతూంది తల్లితో. తానెరుగున్నంతలో రమణమూర్తికెప్పుడూ లేవలేనంత జ్వరంరాలేదు. మనస్సు కలవ రపడినా బైటికి నిబ్బరంగానే ఉంది అన్నపూర్ణ.

రమణమూర్తి ఇంటికి వైద్యులూ, పరిచయస్థులూ, రాత్రీ, పగలూ తిరుగు తున్నారు. అన్నపూర్ణకు అన్నం సహిం చలేదు నిద్రపట్టడంలేదు. అందరిలా తానూ ఒక్కసారి వెళ్ళి చూసెయ్యాలని మనస్సు ఉరకలు వేసింది.

జనం రమణమూర్తికి సేవచేసే సత్తె వమ్మని పొగుడుతున్నారు. అన్నపూర్ణను నిందిస్తున్నారు.

ఇవాళ ఉదయం సత్తెవమ్మ 'రమణ మూర్తిగోరు ఎల్లిపోనారండీ!' అని గట్టిగా ఏడ్చింది.

అదరిపాటుగా అన్నపూర్ణ ఇవతలి కొచ్చింది. అతని శరీరాన్ని చింతచెట్టు క్రింద గడ్డిపరిచి పడుకోబెట్టారు. అలా అతనివైపే చూస్తూ నూతి చపటా మీద నిల్చుంది అన్నపూర్ణ. జనం మూగారు అతని చుట్టూ.

ఇదీ గత కథ.

సూర్యుడు ఎలా మూస్తాందో, దానికి ఇదాం వేటి? అంటున్నారు జనం అన్న పూర్ణ వైపుచూసి. అన్నపూర్ణకు అంత రాంతరాల్లో అతనిపై ప్రేమ పొంగిపొరలిందనీ, అతను కావాలనే కోరికా, అతన్ని చూడా లనే తపనా ఉన్నాయని ఎవరికీ తెలియదు. అంతేకాదు పొరుగూరినుంచి వచ్చే రమణ మూర్తికోసం ఎదురుచూసేది అన్నపూర్ణే

కాని సత్తెమ్మకాదనీ ఎవరికీ తెలియదు. శిలా గుండెలూ బాదుకుని ఏడ్చే సత్తెమ్మ దుఃఖంకన్నా, అన్నపూర్ణ దుఃఖం వెయ్యింతలు ఎక్కువనీ ఎవరూ తెలుసుకోలేదు.

రమణమూర్తికట్టెను నలుగురు భుజాల మీద పెట్టుకున్నారు. నిర్జీవ శిలాప్రతిమలా నిల్చున్న అన్నపూర్ణ గుండెల్లో దావానలం రగిలింది.

'నేను బతకలేను రమణమూర్తిగారూ!' అని దొర్లి దొర్లి ఏడుస్తోంది సత్తెమ్మ. 'నెగు నెగు, ఏటా ఏడుపు? నేను నీకు నేనేటి' అన్నాడు మునసబు. సత్తెమ్మ చెయ్యి పట్టుకుంటూ.

రమణమూర్తి పాడె చెరువు గట్టువెపు వెళ్తోంది. అదే చూస్తోంది అన్నపూర్ణ.

అతని పాడె కనుమరుగయ్యింది.

అన్నపూర్ణ శరీరం నూతిలో పల్టీలు కొట్టి తేలిపోయింది.

*

## పద్మవ్యూహం!

"ఏమిటి సార్! కారు షెడ్‌లో పెట్టేసి బస్సులో వస్తున్నారు!"

"పెట్రోలు గొడవండీ బాబూ!"

"ఇదిగో నిన్నే! ఏమిటి, రెండో కూర వండటానికి కూడా బద్ధకమా?"

"కాదండి! కూరల ధరలు మీకు తెలవనట్లుంది, రెండు కూరలు వండితే ఇరవైన తేదీనుంచి పస్తులు పడుకోవలసిందే!"

"ఏం రా బాబూ కాలేజి లేదూ?"

"స్ట్రైక్ చేస్తున్నాం. ప్రిన్సిపాల్ పది గంటల తర్వాత గేట్లు మూసి స్ట్రిక్ట్ చేస్తున్నాడని!"

"ఏమండీ పబ్లిషరుగారూ! పత్రిక ఇంత ఆలస్యంగా పంపితే ఎలాగండీ!"

"ఏం చెయ్యమంటారు చెప్పండీ, న్యూస్ ప్రింట్ సంక్షోభం పత్రికల గొంతు పిసికేస్తోంది"

"ఇన్ని గొడవల మధ్య యీ కష్టాల్లో బ్రతికేకంటే ఓ గుక్కెడు విషం త్రాగరాదూ?"

"అయ్యో, అదీ ప్రయత్నం చేశానండి! విషం కూడా స్వచ్ఛమైనది దొరకడంలేదు. అంతా కల్తీ. నాలుగు సార్లు విషం పుచ్చుకుంటే అది పని చెయ్యలేదు!"

అయ్యాదీ సంగతి!